
# అడల్ట్స్ ఓన్లీ కథ




# ఆశ

ప్లాట్‌ఫారం వదిలి స్టేషన్ బయటికొచ్చాడు సంతోష్. అలసటను, చికాకుని వదిలించుకోవడానికి ఒక్కసారి ఒళ్ళు విరుచుకుని, పార్కింగ్‌లోంచి కొత్త హోండాసిటీ కారుని బయటకు తీసాడు.

రాత్రి పదకొండు దాటింది. జన సంచారం అంతగాలేదు. రోడ్డంతా నిర్మానుష్యంగా వుంది. ఎప్పుడో ఒకటి-అర తప్పించి వాహనాలు కూడా పెద్దగా తిరగడం లేదు. పగలంతా పాదచారులతో, దూసుకుపోయే వాహనాలతో, వాహనాల రణగొణధ్వనులతో రద్దీగా, గజిబిజిగా, గందరగోళంగా వుండే రోడ్డు. ఇప్పుడు వెలవెలబోతుంది. పగలంతా అదే రోడ్ల మీద ఎంతో జాగరూకతతో డ్రైవ్ చేసే సంతోష్ ఇప్పుడు ట్రాఫిక్ లేక విశాలమైన రోడ్డు మీద తాపీగా, స్టైల్‌గా ఒంటి చేత్తో డ్రైవ్ చేస్తున్నాడు.

అతడి మనసు ఆనందంతో ఉప్పొంగుతోంది. ఉత్సాహంతో ఉరకలు వేయసాగింది. అసలిలాంటి అవకాశం వస్తుందని ఊహించలేదు.

"చమన్‌లాల్ దగ్గర ఉద్యోగంలో చేరి దగ్గర దగ్గర మూణ్నెల్లు అవుతుందేమో! ఉదయం ఎనిమిది గంటలకు డ్యూటీ ఎక్కితే రాత్రి ఇంటికి చేరేదెప్పటికో? రోజంతా చమన్‌లాల్ వ్యాపార లావాదేవీల మీద ఎక్కడెక్కడో తిరుగుతూ ఏ అర్ధరాత్రికోగాని ఇల్లు చేరడు. అతడితో పాటే తనూ! డ్యూటీ ముగించుకుని ఇల్లు చేరేసరికి ఒకటి..రెండు అవుతుంది. భోంచేసి పక్కమీద వాలి అలా కళ్ళు మూస్తాడో లేదో ఇలా తెల్లవారుతుంది. మళ్ళీ డ్యూటీ... అందరికీ ఐతే వారంలో ఆరు రోజులు పనిచేసినమీదట ఆదివారం విశ్రాంతి దొరుకుతుంది. కానీ తనకు ఆదివారం కూడా పనిదినమే! అంతా రొటీన్..విశ్రాంతి లేని జీవితం! ఈ మూణ్నెల్లలో ఒక్కరోజు కూడా శెలవు దొరికింది లేదు. ఇదిగో... ఇన్నాళ్ళకి చమన్‌లాల్ బంధువులింట పెళ్ళికని బయలుదేరివెళ్ళాడు. తిరిగి రావడానికి మూడు రోజులవుతుంది. ఈ మూడు రోజులు తనకిక పూర్తి విశ్రాంతి. అంతేకాదు. ఊరెళుతూ ఈ మూడు రోజులు కారుని తనతోనే వుంచుకొమ్మని చెప్పి కారు కీస్ ఇచ్చి వెళ్ళాడు. చేతిలో శెలవుతోపాటు కారు..అతడికెంతో ఆనందంగా వుంది. ఇప్పుడతడు కారు డ్రైవరులా కాక స్వంతదారులా ఫీలవుతున్నాడు.



## జొన్నకూటి మార్టిన్ ఫిన్‌లె

ఈ ఆనంద సమయాన్ని సెలబ్రేట్ చేసుకోవాలనిపించింది. రోడ్డు ప్రక్కగా కనిపించిన వైన్ షాప్ ముందు కారాపి నాకౌట్ బీర్ తీసుకున్నాడు. కార్లో కూర్చుని పళ్ళ బిగువున కార్క్ ఓపెన్ చేసి, కారు స్టార్ట్ చేసాడు. ఓ చేత్తో బీర్ని కొద్దికొద్దిగా గొంతులోనికి వంపుకుంటూ, మరో చేత్తో డ్రైవ్ చెయ్యసాగాడు. విండో గ్లాసెస్ పూర్తిగా దించి వేయడం వల్ల చల్లటిగాలి విండోలోంచి చల్లగా శరీరానికి తగులుతూ, ఉదయం నుంచి పడిన శ్రమనించి, అలసటనించి శరీరాన్ని సేదదీరుస్తోంది.

అతడికి తన స్నేహితులు గుర్తుకు వచ్చారు. తనంటేగత్యంతరం లేక ఈమధ్యే ఈ రంగంలోనికి వచ్చాడు కానీ వాళ్ళంతా ఎప్పటినించో డ్రైవింగ్ ఫీల్డులలో స్థిరపడినవారు. వారితో ఎప్పుడైనా కలిసినప్పుడు డ్రైవింగ్ ఫీల్డులోని తమ అనుభవాలను చెప్పుకొచ్చేవారు. ముఖ్యంగా ఆడవారి గురించి.. ఇంట్లో భర్తతో తగవు పడి కోపంతో ఇల్లు వదిలే ఇల్లాళ్ళు.. ఏదో కారణంగా తల్లిదండ్రుల మీద అలిగి గడపదాటే ఆడపిల్లలు.. రాత్రి వేళల్లో తమని లిఫ్ట్ అడగడం.. కాస్త లాలనగా, ఓదార్పుగా మాట్లాడి వాళ్ళను తాము అనుభవించడం.. గురించి కథలుగా చెప్పేవారు.

''అదంతా నిజమేనా? ఆడవాళ్ళంత తేలిగ్గా లొంగిపోతారా?'' బీర్ బాటిల్లో అడుగుకు చేరిన కొద్ది బీర్ని గొంతులోనికి వంపుకుని బాటిల్ని బయటకు విసిరేస్తూ అనుకున్నాడు. కారు సిటీ ఔట్స్కర్ట్స్లోకి ప్రవేశించింది. స్ట్రాంగ్ బీర్ తాలూకు మత్తు శరీరాన్ని ఆవరిస్తోంది.

'ఇప్పుడు తన చేతిలో కారుంది. కారులో తనొక్కడే వున్నాడు. ఇలాంటి సమయంలో తన స్నేహితులకు తారసపడినట్టే తనకూ ఎవరైనా అమ్మాయి..'

ఆలోచనల మధ్య డ్రైవ్ చేస్తున్న సంతోష్ అప్పటివరకు రోడ్డువారగా నిలబడిన ఎవరో సడన్గా రోడ్డుమీదికొచ్చి కారుకి అడ్డం పడటంతో సడన్ బ్రేక్ వేశాడు. కొంచెం అజాగ్రత్తగా వుండి వుంటే ఏం జరిగేదో... తల్చుకుంటేనే భయం వేసింది. దాంతోపాటే కోపమూ వచ్చింది.

''ఏం ఇంట్లో చెప్పే వచ్చావా?'' విండోలోంచి బయటకు తలపెట్టి కోపంగా అరవబోయినవాడల్లా ఎవరో గొంతు నొక్కినట్టు ఠక్కున ఆగిపోయాడు. ఈలోగా దగ్గరగా వచ్చిన ఆ వ్యక్తి లోపలికి చూస్తూ ''సారీ! ట్రబులిచ్చినట్టున్నాను. లిఫ్ట్కోసం.. తప్పలేదు. ప్లీజ్'' అంది అభ్యర్ధనాపూర్వకంగా.

సంతోష్ కోపం ఇట్టే మాయమైంది. ''ప్లీజ్ కమిన్'' అన్నాడు డోర్ తెరుస్తూ చిర్నవ్వుతో.

''థాంక్స్'' అంటూ ఆమె ఎక్కి కూర్చుంది. గేర్ వేసి కారుని ముందు కురికించాడు. ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది అతడి మనసు. తన మనసులో అనుకున్నదే తడవుగా ఇలా 'ఓ అమ్మాయి సాక్షాత్కరించడం.. ఇది కల కాదు కదా' అనుకున్నాడు ఓ క్షణం. 'ఇంత రాత్రి వేళ... ఊరి పొలిమేరల్లో.. నిర్జన ప్రదేశంలో.. తనకు ఒంటరిగా తారసపడిన ఈ అమ్మాయి ఎవరై వుంటుంది?' అనుకున్నాడు. అంతలోనే అతడికి నవ్వొచ్చింది. ఎవరు? ఏమిటి? అనే వివరాలతో తనకేం పని? అనిపించి..

హైవే కావడంతో ఎప్పుడో ఒకటి అర ఎదురయ్యే హెవీ వెహికల్స్ తప్పించి ట్రాఫిక్ లేకపోవడంతో రోడ్డు మీద అట్టే దృష్టి నిలపాల్సిన అవసరం కనిపించలేదు. డ్రైవ్ చేస్తూనే ఆమె కేసి చూసాడు.


విండోలోంచి బైటకు చూస్తూ కూర్చుంది. వయసు పద్దెనిమిది ఇరవై మధ్య వుంటుందేమో! చుడీదార్ ధరించి, చూడటానికి కాలేజీ విద్యార్థినిలా వుంది. విండోలోంచి వస్తున్న గాలికి ఆమె ముంగురులు మొహం మీద తేలియాడుతున్నాయి. గాలికి రెపరెపలాడుతూ ఆమె చున్నీ అప్పుడప్పుడు పక్కకు తొలగుతోంది. అలా తొలగినప్పుడు చున్నీ చాటున యవ్వనంతో పరిపుష్టమైన ఆమె వక్షం ఎత్తుగా.. బిగుతుగా.. కవ్విస్తూ.. కనిపిస్తోంది. ఆమె బయటకు చూస్తూ కూర్చోవడంతో అతడు ఏ జంకూ లేకుండా అటే చూస్తూ డ్రైవ్ చెయ్యసాగాడు. చూస్తున్న కొద్దీ నిగ్రహించుకోవడం అతడి వల్ల కావటం లేదు.

'కానీ ఎలా? ఆడవాళ్ళను డీల్ చేయడమెలాగో తనకి బొత్తిగా తెలీదు. ఆమె ముందు తన కోర్కెను బయటపెట్టడమెలాగా? తను ఆమెను కోరుకుంటున్నట్టుగా ఆమె కూడా తనని కోరుకుంటుందని గ్యారంటీ ఏమిటి? ఒకవేళ ఆమె ఒప్పుకోకపోతే? ఇంత చక్కటి అవకాశం చేజార్చుకోవలసిందేనా?' అనుకుంటూ డీలా పడిపోయాడు. కానీ అంతలోనే... 'న్నో.. ఆమె ఒప్పుకుంటే ఏమిటి? ఒప్పుకోకపోతే ఏమిటి? కారుని కొంచెం రోడ్డు ప్రక్కగా నిర్జన ప్రదేశంలోనికి తీసుకెళ్ళి బలవంతంగానైనా ఆమెని...' కోర్కె ప్రేరేపిస్తోంది.

ఎందుకో తలతిప్పిన ఆమె అతడి చూపెక్కడుందో పసిగట్టి, చిన్నగా దగ్గింది. సంతోష్ చప్పున తన చూపుని తిప్పుకున్నాడు.

## చమత్కారి

ఎప్పుడూ షూటింగ్లేనా? అంటోంది అందాల భామ రియాసేన్. మునుపటికంటే బొద్దుగా, ముద్దుగా తయారైన ఈ జవ్వని ఫ్రెండ్స్తో కలిసి తిరగడం అంటే తనకెంతో ఇష్టం అంటోంది. అందుకే షూటింగ్స్ లేని టైంలో ఎవ్వరితో చెప్పకుండా ఫ్రెండ్స్ ఇంటికి చెక్కేసి వారిని సర్ప్రైజ్ చేస్తుంటుందట. బాయ్ఫ్రెండ్స్ అంత అవసరమా అని అడుగుతున్న రియా మీడియాని చూస్తే మాత్రం తనకి భయం అంటోంది. ఎందుకంటే లేనిపోని రూమర్లు ఇక్కడ నిప్పులేకుండా పొగ వస్తున్నట్టు వస్తాయని చమత్కారంగా చెబుతోంది.



''ప్లీజ్ కొంచెం రోడ్డు మీదికి చూసి డ్రైవ్ చేయండి'' అంది. తన మాపెక్కడుందో పసిగట్టి కూడా ఆమె మామూలుగా ఉండటం చూసి సంతోష్‌కి ధైర్యం వచ్చింది.

''సారీ! మీ అందం చూపుతిప్పుకోనివ్వకపోతుంటేనూ..'' అన్నాడు సంజాయిషీ ఇచ్చినట్టుగానూ వుంటుంది ప్లస్ ఆమె రియాక్షనూ తెలుస్తుందని.

అతడి మాటలు ముద్ద ముద్దగా వుండటాన్ని ఆమె గమనించింది.

''రియల్లీ! అంత అందంగా వున్నానా?'' అడిగింది అతడికేసి చూస్తూ.

ఔనన్నట్టుగా అతడు కళ్ళార్పాడు.

అతడి కళ్ళలోని ఎరుపు జీర...ని ఆమె పోల్చుకుంది.

''యూ టూ లుకింగ్ స్మార్ట్..''

''నిఝంగా..'' నమ్మలేనట్టుగా అడిగాడు.

''ఇందులో అంత ఆశ్చర్యపోవలసిందేముంది? ఆడ, మగ మధ్య ఆకర్షణ సహజం'' అంది.

నమ్మలేనట్లుగా చూసాడు ఆమె వంక.

''ఇంత రాత్రి వేళ..ఓ ఆడ మగ దగ్గరగా వున్నప్పుడు ఇద్దరి మనసుల్లోను ఒకే ఆలోచన కలుగుతుంది. మీరు వయసులో వున్నారు. నేను వయసులో వున్నాను. వయసు 'అలా' ప్రేరేపిస్తుంది'' అంది కళ్ళు తిప్పుతూ.

''అంటే మీక్కూ..డా..''

ఔనన్నట్టుగా కళ్ళార్పి తలాడించింది.

సంతోష్ ఆనందంతో ఉక్కిరిబిక్కిరి ఐపోయాడు.

''ఐతే కారు ఓ పక్కకి తీసి ఆపనా?'' అడిగాడు ఆమెకేసి చూస్తూ.


''ఛీ..కారులోనా..'' మొహం అదోలా పెట్టి అంది.

''పోనీ ఏదైనా హోటల్లో..''

''అమ్మో రైడింగ్ జరిగి పట్టుబడితే..'' ఆమె కళ్ళల్లో భయం తొంగి చూసింది.

''మరెలా?'' ఆమెకేసి చూసాడు సందిగ్ధంలో పడి.

ఆమె కొద్దిసేపు తనలో తనే తర్కించుకుని, ''పోనీ..ఓ పని చేస్తే'' అంది.




''ఏమిటి'' ఆతృతగా అడిగాడు సంతోష్.

''మా ఇంటికి వెళదాం..''

''మీ ఇంటికా..'' సంతోష్ సందేహంగా చూసాడు ఆమెకేసి.

''కంగారుపడకండి. మా ఇంట్లో అంతా వూరు వెళ్ళారు. ఏమీ తోచక నేను మా ఫ్రెండ్ ఇంటికి వెళ్ళాను. చెస్ ఆడుకుంటూ కూర్చుండిపోయాను. టైమే తెలీలేదు. దారిలో స్కూటీ ట్రబులిచ్చింది. లక్కీగా మీరు తగిలారు'' అంది.

అదృష్టమంటే తనదే. అందమైన అమ్మాయితో..ఆమె ఇంట్లోనే ఆతిథ్యం. భయమూ, బెరుకూ లేకుండా ఎంచక్కా రాత్రంతా...హాయిగా ఎంజాయ్ చేయవచ్చు అనుకుంటూ ''మీ ఇంటికి వెళదాం'' అన్నాడు.

పది నిముషాల్లో కారు ఆమె ఇంటి ముందాగింది.

డ్యూయల్ లాకింగ్ డోర్ సిస్టమ్ తలుపుని బయటివైపు నుంచి తాళం తీసి ఆమె లోనికి నడిచింది. సంతోష్ కారు విండోస్ క్లోజ్ చేసి, లాక్ చేసి, కీస్ రింగ్‌లో చూపుడు వేలుంచి స్టైల్‌గా తిప్పుకుంటూ గుమ్మంలో అడుగు పెట్టబోయినవాడు కాళ్ళకు బ్రేకులు పడ్డట్టుగా ఠక్కున ఆగిపోయాడు.


''రా బాబూ..ఆగిపోయావేం? రా..'' అంటూ సాదరంగా లోనికి ఆహ్వానించారు గుమ్మంలో ఎదురుపడిన వృద్ధ దంపతులు. 'ఎవరు లేరంది మరి వీళ్ళెవరో' అనుకుంటూ వాళ్ళ వెనుకే వారిని అనుసరించి వెళ్ళాడు.

''కూర్చో బాబూ...'' అంటూ సోఫా చూపించారు.

''సాయంత్రం అనగా స్నేహితురాలింటికని వెళ్ళింది. దానికి చెస్ అంటే భలే సరదా! ఆటలో పడితే బొత్తిగా టైమే తెలీదు. మధ్యలో స్కూటీ ట్రబుల్ ఇచ్చిందట. అమ్మాయికి లిఫ్ట్ ఇచ్చావట కదా! చాలా సంతోషం బాబూ..మర్యాదస్తుడిలా వున్నావు.

## స్పెషాలిటీ

**అటు కుటుంబ కథాచిత్రంలో నటించినా, ఇటు గ్లామర్ తారగా నర్తించినా జ్యోతిక ఇమేజ్ జ్యోతి కదే. ఎప్పుడూ కొత్తదనంతో కన్పించే ఈ లలనామణి ఇప్పుడు సింగీతం శ్రీనివాసరావు కొత్తచిత్రంలో నటిస్తున్నారు. 2002లో నిర్మితమైన లిటిల్‌జాన్ ఇప్పుడు తెలుగులో పాతాళభైరవుడుగా జనం ముందుకి రాబోతోంది. ప్రకాష్‌రాజ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో జ్యోతిక కథానాయిక పాత్రని పోషిస్తోంది.**




అమ్మాయిని క్షేమంగా ఇల్లు చేర్చావు'' అన్నారు సంతోషంగా.

మొహమాటంగా నవ్వాడు సంతోష్.

'సాయంత్రం అనగా స్నేహితురాలి ఇంటికి వెళ్ళింది అని వీళ్ళు చెపుతున్నారంటే ఆమె బయటకు బయలుదేరేటప్పటికి వీళ్ళు ఇంట్లోనే వున్నట్టు కదా! వీళ్ళు ఆమె తల్లిదండ్రులని చెప్పకనే తెలుస్తుంది. మరి ఇంట్లో ఎవరూ లేరని ఆమె తనతో ఎందుకు చెప్పినట్టు? ఇప్పుడేమవుతుంది? ఆమె ఇప్పుడెలా మేనేజ్ చేస్తుంది?' టెన్షన్ మొదలైంది సంతోష్‌లో.

'బహుశా తల్లిదండ్రులు ఇంట్లోనే వున్నారంటే తను జంకుతాడని అలా చెప్పిందేమో? తన ముసలి తల్లిదండ్రులని మేనేజ్ చేయడం ఆమెకు పెద్ద సమస్య కాకపోవచ్చు. లేకపోతే ఏ నమ్మకంతో ఆమె తనని ఇక్కడివరకు తీసుకొస్తుంది. ఆడది కావాలనుకోవాలనే గానీ ఎలాగోలా వ్యవహారాన్ని చక్కబెట్టగలదు' అనుకున్నాడు.



ఇంతలో చేతిలో గ్లాసుతో వచ్చిన ఆమె గ్లాసతడి చేతికందిస్తూ, ''ఈ మజ్జిగ తీసుకోండి. విరుగుడుగా పనిచేస్తుంది'' అంది చిన్నగా.

తను మత్తులో వున్న విషయాన్ని ఆమె కనిపెట్టేసిందని ఇబ్బందిగా నవ్వుతూ గ్లాసందుకున్నాడు. మత్తులో తను కూరుకుపోయి...నిద్రలోకి జారుకోకుండా.: ఆమె ముందుచూపునకు అతడు ఆశ్చర్యపోయాడు. ఒక్కగుక్కలో గ్లాసు ఖాళీ చేసి ఆమెకందిస్తూ..చిలిపిగా నవ్వాడు.

''అమ్మా నేను ఈయన్ను పంపించి వస్తాను'' అంటూ సంతోష్ వేపు తిరిగి ''రండి'' అంది గుమ్మం వేపు దారితీస్తూ.

''థాంక్స్ బాబూ..వెళ్ళిరా'' అన్నారు ఆమె తల్లిదండ్రులు.

సంతోష్‌కి అంతా గందరగోళంగా వుంది. లేచి ఆమె వెనుకనే బయటకు నడిచాడు.

''అమ్మా..నాన్నా..ఇంట్లో..నాకు మనస్కరించలేదు సారీ..'' అంది ఇబ్బందిగా మొహం పెట్టి.

సంతోష్ ఖంగుతిన్నాడు. తననింతవరకు ఊరించి..ఇలా సింపుల్‌గా 'సారీ' చెపుతుందని అతడు ఊహించలేదు.

చేతికి అందిన స్వర్గం చేజారిపోయిందన్న బాధ అతడిని నిలువనీటం లేదు. ఆశ చూపి...ఇంతవరకు తీసుకొచ్చి ఇప్పుడు సారీ చెప్పటం...ఓ విధంగా తనని వెర్రివాణ్ణే చేయటం తప్ప మరేం కాదనిపించి అవమానంగా అనిపించింది. ఉక్రోశం పొడుచుకొచ్చింది.

''ఏం తల్లిదండ్రులు ఇంట్లోనే వున్నారని నీకు తెలీదా?..తెలిసీ లేరని చెప్పి ఇంటి వరకు నన్నెందుకు తీసుకొచ్చావ్?'' అడిగాడు రోషంగా.

''ఆ 'ఉద్దేశ్యం'తో మటుక్కాదు''

''అలా అయితే నన్నెందుకు ఆశ పెట్టావు'' నిలదీశాడు పళ్ళు నూరుతూ.

''.........''

''చెప్పు 'ఆ' ఉద్దేశ్యం లేనప్పుడు నన్నెందుకు ఆశ పెట్టావు'' రెట్టించాడు.

''లిఫ్ట్ అడిగి కారు ఎక్కిన తర్వాత గమనించాను మీ మాట తీరు..మీ కళ్ళల్లోని ఎరుపు జీర..! మీ చూపులో 'కోర్కె'ను కూడా. ఆల్కహాల్ మత్తులో పడిన మనిషి విచక్షణ కోల్పోతాడు. కారులో ఉన్నది మీరు, నేను మాత్రమే. హై వే రోడ్డు..అటూ ఇటూ నిర్జన ప్రదేశం. ఏ క్షణంలోనైనా మీకేదైనా పాడాలోచన వస్తే నా గతేం కాను? మీరలాంటి వారు కాకపోవచ్చు. అది వేరే విషయం. కానీ ఎంతైనా ఆడదాన్ని. నా భయం నాది.''

సంతోష్ అప్రతిభుడయ్యాడు.

ఆమె తనని చదివినట్టుగా..ఏం జరిగి వుండేదో అంత ఖచ్చితంగా అంచనాకి రావటం..చూసి అవాక్కయిపోయాడు.

''రిస్క్ నుంచి తప్పించుకోవడం కోసమే నేను నటించాను. నమ్మించాను''

'నిజమే. ఆమె తననలా ఆశ పెట్టి వుండకపోతే...'

''నేను మిమ్మల్ని ప్రలోభపెట్టి వుండొచ్చు. కానీ ఇందువల్ల నన్ను నేను సేవ్ చేస్కోటమే కాదు మిమ్మల్నీ సేవ్ చేసాను''

'నిజమే 'ఆ' ఆవేశంలో తను ఎంతకైనా తెగించేవాడు. అప్పుడు తన కోరిక తీరటం మాట అటుంచి అత్యాచార నేరం క్రింద కటకటాలపాలయ్యేవాడు. రెండు నిముషాల క్షణికావేశానికి తక్కువలో తక్కువ ఏడేళ్ళు అనుభవించాల్సి వచ్చేది' అనుకుంటూ కారు వైపు తిరిగాడు.

''సారీ'' అంది ఆమె వెనుకనించి.

సంతోష్ తల అడ్డంగా వూపుతూ ''థాంక్స్'' అంటూ కారు కేసి నడిచాడు. అతడి మనసులో ఇప్పుడెలాంటి ఆలోచనా లేదు ఆమె పట్ల కృతజ్ఞత మినహా.

☆

## సరికొత్తగా 'వీరభద్ర'!

**'యజ్ఞం' లాంటి హిట్ చిత్రాన్ని అందించిన యువ దర్శకుడు ఎ.ఎస్.రవికుమార్ చౌదరి దర్శకత్వంలో యువరత్న బాలకృష్ణ నటిస్తున్న 'వీరభద్ర' సినిమాపై అభిమానులు ఆశలు పెంచుకుంటున్నారు. అందుకు తగ్గట్టే ఈ సినిమా పబ్లిసిటీలో కనిపిస్తున్న కొత్తదనం ఆ ఆశల్ని మరింతగా పెంచుతోంది. ఈ సినిమాలో బాలయ్య బాబుని ఎంతో గ్లామర్‌గా సరికొత్తగా చూపించే ప్రయత్నం స్టిల్స్ చూస్తే అర్థమవుతుంది. ఉత్తరాది అందాల భామ తనుశ్రీ దత్తా కూడా ఈ సినిమాకి మరో ఆకర్షణ కావచ్చు. సో, వీరభద్రుడు విజయబావుటా ఎగరేస్తాడేమో!**